తేది: 20.03.2017

ద్రావిడ విశ్వవిద్యాలయం విద్యా విభాగం డా.ఎస్.విజయవర్ధిని ఆధ్వర్యంలో "మల్టీకల్చరలిజం – ఛాలెంజెస్ ఇన్ క్లాస్ రూమ్ టీచింగ్" అన్న అంశంపై రెండు రోజుల యు.జి.సి జాతీయ సదస్సును ఎమెనో భవనంలో సోమవారం ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన **వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ** మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యా సంస్థలు, కార్పొరేట్ విద్యా సంస్థలు కూడా విద్యార్థుల్ని వారి వారి స్థాయిల ఆధారంగా విభజిస్తున్నాయని, అందులోనూ ప్రాథమిక మాధ్యమిక స్థాయిలో ఈ భేదం బాగా ప్రబలిందన్నారు. ఈనాటి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. ఇవన్నీ విద్యావేత్తలు, మేధావులు పరిష్కరించాల్సిన సమస్యలని వివరించారు. భారతదేశం వంటి బహుళత్య సమాజాల్లో గుణాత్మక విద్య ఒక మిధ్యగానే మిగిలిపోయిందన్నారు. ఈ సదస్సులో **ఆచార్య ఘంటారామేష్ గారు కీలకోపన్యాసం చేస్తూ..** ఉపాధ్యాయులంటే ప్రాథమిక స్థాయి నుంచి విశ్వవిద్యాలయాల స్థాయి దాకా ఎక్కడున్నా ఉపాధ్యాయుడి బాధ్యత ఒక్కటేనని, తరగతి గదిలో వారి భవనా బాధ్యత ఏ అంశం బోధించినా ఒక్కటేనన్నారు. భారతదేశం స్థూలంగా ఒక సంస్కృతికి సంబంధించినదే అయినా, మన దేశ సంస్కృతిలో ఎన్నో ఉపసంస్కృతులు ఇమిడి ఉన్నాయన్నారు. గత రెండు మూడు దశాబ్దాల క్రితం వరకు ఈ ఉపసంస్కృతుల సమ్మిళిత స్థితి భారతదేశంలోని తరగతి గదిలోకి ప్రవేశించలేదని ప్రస్తుతం అది ఒక ముఖ్య స్థానాన్ని ఆక్రమించిందన్నారు. ఉపాధ్యాయుడు విద్యార్థుల సామాజిక, సాంస్కృతిక నేపథ్యాలను, వైరుధ్యాలను దేశ సాంస్కృతిక – భాషా పరమైనవి దృష్టిలో ఉంచుకుని విద్యా బోధన చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. విద్యార్థుల మానసిక స్థితి, సాంస్కృతిక స్థితి రెండింటినీ పరిగణించి విద్యా విధానాన్ని పటిష్ట పరచాలని చెప్పారు. విద్యార్థి యొక్క గృహ సంస్కృతిని తరగతి సంస్కృతితో ఏకీకృతం చేయడం నేటి విద్యా విధానం యొక్క ముఖ్య లక్ష్యంగా చేయాలని తెలిపారు. అనంతరం సదస్సు సంచాలకులు డా.ఎస్.విజయవర్ధిని సదస్సు యొక్క లక్ష్యాలను వివరించారు. మెర్సీజ్యోతి సదస్సుకు ఆహ్వానం పలుకగా, డా.జె.వి.సత్యవాణి అతిథుల్ని పరిచయడం చేశారు. ఈ సదస్సులో విశ్వవివిద్యాలయం విద్యా మానవ వనరుల అభివృద్ధి పీఠాధిపతి ఆచార్య జి.లోకనాథరెడ్డి, ఆచార్య శ్రీనివాస్ కుమార్, శాఖాధిపతి డా.యశోద, పీఠాధిపతులు, శాఖాధిపతులు, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




